జగనన్న మాకు దైవంతో సమానం



ఈ చిత్రంలో కనిపిస్తున్న మహిళ పేరు లక్ష్మమ్మ. వీరిది గుడిబండ మండలం కేకాతి గ్రామం. జగనన్న ముఖ్యమంత్రి అయిన తర్వాత లక్ష్మమ్మ కుటుంబం రూ.3,21,967 లబ్ధి పొందింది. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ రూ.1,53,357, వైఎస్సార్ రైతు భరోసా ద్వారా రూ.40,500, వైఎస్సార్ సున్నా వడ్డీ కింద రూ.2,271, వైఎస్సార్ చేయూత ద్వారా రూ.18,750, వైఎస్సార్ ఆసరా కింద రూ.14,890, వైఎస్సార్ పంటల బీమా ద్వారా రూ. 2,949, వైఎస్సార్ ఆరోగ్య ఆసరా రూ. 7,250, వైఎస్సార్ పింఛన్ కానుక ద్వారా రూ. 82,000 పొందారు. 'గతంలో ఎవరూ మాకు ఇంతగా లబ్ధి చేకూర్చలేదు... అందుకే జగనన్న మాకు దైవంతో సమానమని' లక్ష్మమ్మ హర్షం వ్యక్తం చేశారు.



ఈ చిత్రంలో లేవలేని స్థితిలో ఉన్న వ్యక్తి పేరు చిన్న నరసింహప్ప, వీరిది లేపాక్షి మండలం కోడిపల్లి, అనారోగ్యం కారణంగా ఈయన పైకి కూడా లేవలేని పరిస్థితి. భార్య, పిల్లలు కూలి పనులు చేస్తున్నారు. ఆరోగ్యశ్రీ కింద ఉచితంగా వైద్యసేవలు పొందుతున్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతు భరోసా, ఆసరా, సున్నా వడ్డీ (డ్వాక్రా), పింఛన్, చేయూత పథకాల ద్వారా ప్రభుత్వం నుంచి రూ.2.4 లక్షలు సాయంగా పొందారు. గతంలో బతుకుబండిని లాగేందుకు అవస్థలు పడ్డామని, ఇప్పుడు ప్రభుత్వం అండగా ఉండటంతో జీవనానికి ఏ ఇబ్బంది లేదని చిన్న నరసింహప్ప హర్షం వ్యక్తం చేస్తున్నారు. అన్ని రకాలుగా సాయం చేస్తున్న జగనన్న తమకు దైవంతో సమానమని చెబుతున్నారు.



చిత్రంలో కనిపిస్తున్న మహిళ పేరు ఇందిరమ్మ. వీరిది గోరంట్ల మండలం గంగాదేవపల్లి. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ఇందిరమ్మ కుటుంబం వివిధ సంక్షేమ పథకాల ద్వారా రూ.1,39,931 లబ్ధి పొందింది. పేదలకు సీఎం వైఎస్ జగన్ అన్ని విధాలా అండగా నిలుస్తున్నారని ఇందిరమ్మ కొనియాడారు.







గుడిబండ: లబ్ధిదారులకు సంక్షేమ క్యాలెండర్ అందజేస్తున్న ఎమ్మెల్యే తిప్పేస్వామి, లేపాక్షి: గడప గడపకూ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ ఇక్బాల్, గోరంట్ల: సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే శంకరనారాయణ

- వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ మేలును ఎన్నటికీ మరువం
- అన్ని విధాలా అండగా ఉన్నారంటూ లబ్ధిదారుల హర్షం

గుడిబండ: బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే తిప్పేస్వామి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కేకాతి గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు ఎంపీపీ రాధమ్మ, జెడ్పీటీసీ సభ్యుడు భూతరాజు, సర్పంచ్ నరసమ్మ ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుంటూనే ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు అందాయా? లేదా? అనే విషయం ఆరా తీశారు. ఒక వేళ అందకపోతే వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఇళ్లు మంజూరు చేయాలని, పొలాలకు వెళ్లే రహదారులు అభివృద్ధి చేయాలని రైతులు, ప్రజలు కోరారు. ఎమ్మెల్యే తిప్పేస్వామి మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలలో 95 శాతం అమలు చేశారన్నారు. గత మూడేళ్ల పాలనలో ఒక్కో కుటుంబానికి అర్హత బట్టి రూ.75 వేల వరకు నేరుగా వారి బ్యాంకు ఖాతాలకు జమ చేశారని వివరించారు. మడకశిర నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానన్నారు. ప్రతి ఒక్కరూ వచ్చే ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలన్నారు. కార్యక్రమంలో వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ నళిని, వక్కలిగ కార్పొరేషన్ డైరెక్టర్ నాగన్న, తహసీల్దార్ నాగభూషణం, సింగల్‌విండో అధ్యక్షుడు చంద్రశేఖర్, సర్పంచులు యంజారకేగౌడు, సతీష్, లక్ష్మినారాయణ, వైస్ ఎంపీపీ రత్నమ్మ, బీసీసెల్ ప్రధాన కార్యదర్శి కె.శివకుమార్, బీసీ, ఎస్సీ సెల్ కన్వీనర్లు పాండు, రమేష్, నాయకులు ఈరన్న, శివరాజ్, చంద్రప్ప, నింగప్ప తదితరులు పాల్గొన్నారు.

లేపాక్షి: రాష్ట్రంలో పేదలు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పని చేస్తున్నారని ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం మండలంలోని కోడిపల్లి, విబూతిపల్లి గ్రామాల్లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా వీరజవాన్ చంద్రశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్సీ ఇక్బాల్ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ రాష్ట్రంలో పేదల అభివృద్ధి కోసం నవరత్నాల పథకాలు అమలు చేసి వారి పురోభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. సంక్షేమ పథకాలు దళారీ వ్యవస్థ లేకుండా నేరుగా పేద ప్రజలకు అందేలా చర్యలు తీసుకోవడం పై అన్ని వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే అబ్దుల్‌ఘని మాట్లాడుతూ ప్రతి పక్షనేత చంద్రబాబు కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేయడంలో దిట్టగా మారారన్నారు. అయితే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను సైతం అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు కొండూరు వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు పాలనలో కోడిపల్లి గ్రామంలో నీటి కోసం ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని తెలిపారు. అలాంటి సమయంలో తన సొంత ఖర్చులతో బోరు వేయించి ప్రజల దాహాన్ని తీర్చిన విషయం ప్రజలందరికీ తెలుసన్నారు. ముఖ్యమంత్రి జగనన్న పాలనలో నీళ్ల సమృద్ధిగా ఉన్నాయన్నారు. కళ్లబొల్లి మాటలు చెప్పేవారి మాటల నమ్మకుండా ప్రజలకు ఏ ప్రభుత్వం మేలు చేస్తుందో అలాంటి ప్రభుత్వానికి పట్టం కట్టాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మంజునాథ్, ఎంపీడీఓ నరసింహనాయుడు, తహసీల్దార్ బాబు, జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసరెడ్డి, వైస్ ఎంపీపీ అంజనరెడ్డి, నీలావతి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నారాయణస్వామి, సింగిల్ విండో అధ్యక్షుడు రమేష్‌రెడ్డి, స్థానిక నాయకులు శ్రీనివాసరెడ్డి, శంకరరెడ్డి, పాపన్న, రుద్రప్ప, మూర్తి, శ్రీరాములు అశోక్, లక్ష్మినారాయణ పాల్గొన్నారు.

గోరంట్ల: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో కుల, మత రాజకీయాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ పేర్కొన్నారు. మండలంలోని బూదిలి గ్రామ పంచాయతీ పరిధిలోని గంగాదేవపల్లి, పాపిరెడ్డిపల్లి, రామన్నపల్లి గ్రామాల్లో సర్పంచ్ రామాంజినేయులు, గోరంట్ల మార్కెట్ యార్డు చైర్మన్ బూదిలి వేణుగోపాల్‌రెడ్డి నేతృత్వంలో ఎమ్మెల్యే శంకరనారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే శంకరనారాయణ గడపగడపకూ వెళ్లి సంక్షేమ లబ్ధిని వివరిస్తూనే స్థానిక సమస్యలను తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ 2014 ఎన్నికల ముందు చంద్రబాబు రాజకీయ లబ్ధి కోసం 600కు పైగా ఆచారణ సాధ్యంకాని హామీను ఇచ్చి ఆ తర్వాత వాటిని గాలికొదిలేశారని విమర్శించారు. అయితే సీఎం జగన్ ఎన్నికలకు ముందుకు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నారన్నారు. నవరత్రాలతో పేదల కుటుంబాల్లో వెలుగులు నింపుతున్నారన్నారు. అనంతరం రామన్నపల్లిలో రూ.9 లక్షలతో నిర్మించ తలపెట్టిన పాఠశాల ప్రహరీ నిర్మాణానికి ఎమ్మెల్యే శంకరనారాయణ భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రమీల, జెడ్పీటీసీ సభ్యుడు పాలేజయరాంనాయక్, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు బాషా, జిల్లా సహకార బ్యాంక్ డైరెక్టర్ పాటూరి శంకరరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ లక్ష్మినరసప్ప, గోరంట్ల మారెట్క్ యార్డు ఉపాధ్యక్షుడు నూర్‌మహమ్మద్, మండల ఉపాధ్యక్షుడు నాగభూషణరెడ్డి, తహసీల్దార్ రంగనాయకులు, ఎంపీడీఓ రఘునాథగుప్తా, బూదిలి ఎంపీటీసీ సభ్యులు మంజునాథ్, నాయకులు శివారెడ్డి, నాగేనాయక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నతస్థితికి చేరుకోవాలి

- ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్



విద్యా సామగ్రి పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్

హిందూపురం: పేద విద్యార్థులు ఉన్నస్థితి నుంచి ఉన్నతస్థాయికి చేరుకోవాలన్నదే సీఎం జగన్ లక్ష్యమని ఎమ్మెల్సీ మహమ్మద్‌ఇక్బాల్ అన్నారు. మున్సిపాల్టీ పరిధిలోని 31వ వార్డు కరుణాపురం బాలుర మున్సిపల్ ప్రైమరీ స్కూల్‌లో వార్డు కౌన్సిలర్ చిన్నమ్మ, సీఎస్‌పీ నాగరాజు ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్‌ను శుక్రవారం ఎమ్మెల్సీ, మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఇక్బాల్ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా పేద విద్యార్థులు సైతం సాంకేతిక విద్యను నేర్చుకోవాలనే ప్రభుత్వం ప్రతి పాఠశాలలో కంప్యూటర్లను ఏర్పాటు చేయడంతో పాటు 8వ తరగతి నుంచి విద్యార్థులకు ట్యాబ్‌లు అందించి బైజ్యూస్ కంటెంట్‌తో ఆధునిక విద్యబోధనకు శ్రీకారం చుట్టిందన్నారు. సాంకేతిక విద్యలో రాణిస్తూనే క్రీడల్లోనూ ప్రతిభ కనపర్చాలన్నారు. అనంతరం విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు, పెన్సిల్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ ఘని, వైఎస్సార్‌సీపీ మాజీ సమన్వయకర్త కొండూరు వేణుగోపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు నాసీరా ఖాను, నాగేంద్రబాబు, వైఎస్సార్‌సీపీ నాయకులు సీఎస్‌పీ నాగరాజు, శ్రీరాములు, సోమశేఖర్‌రెడ్డి, మోహన్ బాబు, షఫీ, శ్రీనివాసులు, ఇమ్రాన్, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీలకు అతీతంగా సంక్షేమ ఫలాలు

- ఎమ్మెల్యే తిప్పేస్వామి



ఎమ్మెల్యే తిప్పేస్వామి చేతుల మీదుగా లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ దృశ్యం

రొళ్ల: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందజేస్తున్నామని ఎమ్మెల్యే తిప్పేస్వామి పేర్కొన్నారు. శుక్రవారం మధ్యాహ్నం స్థానిక అయ్యప్పస్వామి ఆలయం ఆవరణంలో కొత్తగా 192 మందికి లబ్ధిదారులకు మంజూరైన పింఛన్లను పంపిణీ చేశారు. ఎంపీడీఓ రామారావు అధ్యక్షత జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే తిప్పేస్వామి, రాష్ట్ర వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ నళిని, డైరెక్టర్ నేత్రావతితో కలిసి మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు పింఛన్లు పెంచుతున్నారని, వచ్చే జనవరి నుంచి రూ.3 వేలు ఇచ్చితీరతామన్నారు. ఒక్క రొళ్ల మండలంలోనే ప్రతి నెల 5,624 మంది పింఛన్ లబ్ధిదారులకు రూ.1.65 కోట్లు అందిస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ.69 వేల కోట్లు ప్రతి ఏడాది లబ్ధిదారులకు పింఛన్ డబ్బులు చెల్లిస్తున్నామన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రత్నమ్మ, ఎంపీటీసీ సౌమ్య, సింగిల్ విండో అధ్యక్షుడు మోతీ రాంనాయక్, మార్కెట్ యార్డు డైరెక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నేడు గడప గడపకూ మన ప్రభుత్వం

పరిగి: మండల కేంద్రం పరిగిలో శనివారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నరసింహమూర్తి ఓ ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ ఆధ్వర్యంలో ఉదయం 9 గంటల నుంచి కురుబ వీధి, పాత ఎస్సీ కాలనీ, బోయపేటల్లో కార్యక్రమం నిర్వహిస్తామన్నారు.

లేపాక్షి: మండలంలోని కోడిపల్లి పంచాయతీ పరిధిలో ఉన్న నాగేపల్లి, కొత్తపల్లి గ్రామాల్లో ఎమ్మెల్సీ మహమ్మద్‌ఇక్బాల్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం 8.30 గంటల నుంచి గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నారాయణస్వామి తెలిపారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

పెనుకొండ రూరల్: మండల పరిధిలోని కురువాండ్లపల్లికి చెందిన కురుబ రామాంజనేయులు భార్య రంగమ్మ ఇటీవల ఓ ప్రమాదంలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శంకర నారాయణ కురువాండ్లపల్లికి వెళ్లి రంగమ్మ భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట జెడ్పీటీసీ శ్రీరాములు, ఎంపీపీ గీతా రామ్మోహన్‌రెడ్డి, కొండల రాయుడు తదితరులు పాల్గొన్నారు.

పీఎంఎస్‌బీవై పథకాన్ని వర్తింపజేయండి

రొళ్ల: ఉపాధి పథకం కింద పనిచేస్తున్న కూలీలకు ప్రధాన మంత్రి సురక్ష బీమా పథకాన్ని బ్యాంకు అధికారులు వర్తింపజేయాలని సీఎల్‌ఆర్సీ కోర్సు డైరెక్టర్ లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని ఆర్.వడ్రహట్టి గ్రామ సమీపంలో ఉపాధి పథకం ద్వారా చేపట్టిన మట్టి రోడ్డు పనులను ఉపాధి సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఏపీజీబీ బ్యాంక్ మేనేజర్ నాగరమణతో కలిసి ఆయన మాట్లాడుతూ కూలీలకు బీమా సౌకర్యాన్ని కల్పించాలన్నారు.

నేడు పింఛన్ల పంపిణీ

పరిగి: మండల కేంద్రంలోని బీరప్ప ఆలయ ప్రాంగణంలోని కళ్యాణ మండపంలో శనివారం మధ్యాహ్నం 2.30 గంటలకు జరిగే కార్యక్రమానికి కొత్తగా మంజూరైన పింఛన్లను ఎమ్మెల్యే శంకరనారాయణ చేతుల మీదుగా పంపిణీ చేయనున్నట్లు ఎంపీడీఓ సరస్వతి తెలిపారు.

మడకశిర(అగళి): అగళిలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణంలో శనివారం మధ్యాహ్నం 1 గంటకు నూతనంగా మంజూరైన పింఛన్లను ఎమ్మెల్యే తిప్పేస్వామి చేతుల మీదుగా పంపిణీ చేయనున్నట్లు ఎంపీడీఓ శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు.

క్లుప్తంగా

గీత కార్మికుల నిరసన



డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న ఈడిగ కులస్తులు

హిందూపురం: హిందూపురం ప్రాంతంలో కల్లుగీతపై ఆధారపడి జీవనం సాగించే కూలీలు, కార్మికులను వృత్తికి దూరం చేసేందుకు కొందరు వేధిస్తున్నారని కౌన్సిలర్ మల్లికార్జునగౌడ్, రామకృష్ణప్ప ఆరోపించారు. శుక్రవారం ఈడిగ సంఘం నాయకులు, గీత కార్మికులు ర్యాలీ చేశారు. అనంతరం తహసీల్దార్ ఆఫీసు వద్ద ధర్నా చేసి డిప్యూటీ తహసీల్దార్ వెంకటేశులుకు వినతిపత్రం అందించారు. కల్లు వ్యాపారులు కల్లును కల్తీ చేస్తున్నారని కొందరు అనవసరంగా ప్రచారం చేస్తూ ఇబ్బంది పెడుతున్నారని వాపోయారు. కార్యక్రమంలో పుల్లరెడ్డి, ప్రశాంత్‌గౌడ్, తిరుమలేష్‌గౌడ్, మురళీ తదితరులు పాల్గొన్నారు.

చిత్రావతి నదిలోకి గ్రానైట్ వ్యర్థాలు



చిత్రావతి నది వద్ద వదిలిన గ్రానైట్ వ్యర్థాలు

చిలమత్తూరు: మండలంలోని కొడికొండ సమీపంలోని గ్రానైట్ పరిశ్రమలు నదులను డంపింగ్ యార్డులుగా మారుస్తున్నాయి. మొరంపల్లి వద్ద పదుల సంఖ్యలో గ్రానైట్ పరిశ్రమలు ఉన్నాయి. అయితే వారు ఇష్టారాజ్యంగా గ్రానైట్ వ్యర్థాలను నదుల్లోకి వదులుతుండటంతో నీరంతా కలుషితమవుతోంది. ఇరిగేషన్ అధికారులు సదరు గ్రానైట్ పరిశ్రమల యాజమాన్యాలకు నోటీసులు అందించినా వారితీరు మాత్రం మారడం లేదు. పొల్యూషన్ బోర్డు అధికారులు కూడా పట్టించుకోవడం లేదని రైతులు, స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలంటున్నారు.

సచివాలయం తనిఖీ

సోమందేపల్లి: మండలంలోని మాగేచెరువు గ్రామంలో ఉన్న గ్రామ సచివాలయాన్ని శుక్రవారం ఎంపీడీఓ వెంకటేశ్వర్లు తనిఖీ చేశారు. కార్యాలయంలో రిజిస్టర్లను పరిశీలించారు. ప్రజల నుంచి వచ్చే అర్జీలను సకాలంలో పరిష్కరించాలని సూచించారు.

సందడిగా ముగ్గుల పోటీ

పెనుకొండ: పట్టణంలోని పరిటాల శ్రీరాములు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ రమేష్‌రెడ్డి నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు సంక్రాంతి విశిష్టతను తెలిపే భోగి, కనుమ, మకర సంక్రాంతి విశిష్టతలను తెలిపే విధంగా ముగ్గులను వేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు జయప్ప, శ్రీదేవి,ప్రతాప్, ఓబులేసు, రంగనాయకులు తదితరులు పాల్గొన్నారు.

దుద్దేబండలో పొలంబడి

పెనుకొండ రూరల్: మండలంలోని దుద్దేబండ గ్రామంలో శుక్రవారం ఏడీ స్వయంప్రభ ఆధ్వర్యంలో రైతు బాలసుబ్రమణ్యం పొలంలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. కదిరి వ్యవసాయ పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్తలు నీలిమా, వేమన పాల్గొని వేరుశనగ సాగులో పక్షి స్థావరాలు, ఆకులు కత్తిరింపు పద్ధతులు, కలుపు, సమగ్ర పంటల యాజమాన్య పద్ధతుల గురించి రైతులకు అవగాహన కల్పించారు.

సంక్షిప్త సమాచారం

చోళమాంబదేవికి ప్రత్యేక పూజలు



అలంకరణలో చోళమాంబదేవి

అమరాపురం: మండల కేంద్రంలోని కోటవీధిలో వెలసిన చోళమాంబదేవికి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు శ్రీనివాస్ సుప్రభాతసేవ, పంచామృతాభిషేకం, సాయంకాలం మహిళా భక్తులచే కుంకుమార్చన తదితర పూజలు చేశారు. అనంతరం భక్తులు తెచ్చిన వివిధ పూలతో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి మహా మంగళ హారతి ఇచ్చారు.

నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

పెనుకొండ రూరల్: మండలంలోని గుట్టూరులో శనివారం సక్షం స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని ఏర్పాటు చేశామని ఆ సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. కంటి సమస్యలు ఉన్నవారు పంచాయతీ కార్యాలయం వద్దకు ఉదయం 9 గంటలకు హాజరు కావాలన్నారు. ఆధార్, ఫోన్, జత బట్టలతో రావాలని, అవసరం మేరకు బెంగళూరులో ఆపరేషన్లు చేయిస్తామన్నారు.

పోటీతత్వం అలవర్చుకోవాలి

పరిగి: అన్ని రంగాల్లోనూ పోటీతత్వం అలవర్చుకోవాలని, అప్పుడే విజయాలు సిద్ధిస్తాయని ధనాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వరరావు తెలిపారు. మండలంలోని ధనాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు ఇటీవల పెట్రోలియం కన్జర్వేషన్ రీసెర్చ్ అసోసియేషన్ న్యూఢిల్లీ ఆధ్వర్యంలో జరిగిన వ్యాసరచన, చిత్రలేఖనంపై పోటీలు నిర్వహించారు. పాఠశాల తరపున విద్యార్థులు గానశ్రీ, అలేఖ్య, దీక్షిత, మంజుల హాజరై విజేతలుగా నిలిచారు. ఈక్రమంలో శుక్రవారం పాఠశాలలో విజేతలను అభినందించారు.

విగ్రహ నిర్మాణానికి విరాళం

హిందూపురం టౌన్: పట్టణంలో ఏర్పాటు చేయనున్న శ్రీకృష్ణదేవరాయల విగ్రహ నిర్మాణానికి పట్టణ వైఎస్సార్‌సీపీ నాయకుడు రమణ రూ.60 వేలను విరాళంగా అందజేశారు. శుక్రవారం ఆ మొత్తాన్ని బలిజ సంఘం నాయకులు విజయ్‌కుమార్, ఉమేష్, ఆది, కౌన్సిలర్ రామచంద్రలకు అందజేశారు.

యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడి

రొద్దం: వ్యవసాయంపై ఆధారపడిన ప్రతి రైతూ పంటల సాగులో యాజమాన్య పద్ధతులను పాటిస్తే అధిక దిగబడులు సాధిస్తారని కదిరి పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు వేమన, నీలిమ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఎల్ తిమ్మాపురం, చిన్న మంతూరు గ్రామాల్లో శాస్త్రవేత్తలు పర్యటించారు. గ్రామాల్లో మొక్కజొన్న, పొద్దుతిరుగుడు, పప్పుశనగ, ఎండుమిర్చి, లిల్లీ తదితర పంటలను శాస్త్రవేత్తలు పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు, సలహాలిచ్చారు.

విజిలెన్స్ అధికారుల రాకతో దుకాణాల బంద్

మడకశిర: పట్టణంలోకి శుక్రవారం కూడా విజిలెన్స్ అధికారులు వచ్చారన్న సమాచారంతో వ్యాపారులు దుకాణాలన్నీ బంద్ చేశారు. గురువారం కూడా విజిలెన్స్ అధికారులు రావడంతో దుకాణాలను బంద్ చేసిన విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా రెండు రోజుల నుంచి విజిలెన్స్ అధికారులు మడకశిర ప్రాంతంలోనే మకాం వేశారు. విజిలెన్స్ అధికారులు మడకశిర ప్రాంతంపై ఎందుకు నిఘా పెట్టారన్న విషయం చర్చనీయాంశంగా మారింది.

రోడ్ల పరిశీలన

మడకశిర: నియోజకవర్గంలో శుక్రవారం ధర్మవరం ఆర్‌అండ్‌బీ ఈఈ సంజీవయ్య పర్యటించారు. ఆయన గుడిబండ, అమరాపురం మండలాల్లో పర్యటించి వివిధ తారు రోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనుల్లో నాణ్యత లోపిస్తే బిల్లులు చెల్లించమన్నారు.

డ్రైడే తప్పక పాటించాలి



డ్రైడేపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

హిందూపురం టౌన్: ప్రజారోగ్యంలో పరిసరాల పరిశుభ్రత అత్యంత ప్రధానమైదని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కృష్ణారెడ్డి, డీసీహెచ్ఎస్ తిప్పేంద్రనాయక్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఆస్పత్రి వార్డు, పరిసరాల్లో ఫ్రైడే–డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డీపీఎంఓ డాక్టర్ కుళ్లాయప్ప నాయక్, ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రోహిల్ కుమార్, ఆర్ఎంఓ రుక్మిణమ్మలు పాల్గొన్నారు. అలాగే బోయపేట ఆరోగ్య ఆరోగ్య కేంద్రం పరిధిలో ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు.

నూతన పింఛన్ల పంపిణీ

మడకశిర: పట్టణంలోని కోటవీధి వార్డు సచివాలయం పరిధిలో శుక్రవారం మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ వెంకటలక్ష్మమ్మ నూతన పింఛన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో 14వ వార్డు సచివాలయం కన్వీనర్ రీనా, వెల్ఫేర్ అసిస్టెంట్ శివనాయక్ తదితరులు పాల్గొన్నారు.

వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న డిప్యూటీ డీఎంహెచ్ఓ మంజువాణి

అమరాపురం: ప్రస్తుతం గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని అందువల్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ డీఎంహెచ్ఓ మంజువాణి పేర్కొన్నారు. శుక్రవారం హేమావతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె హాజరు పట్టికను పరిశీలించారు. మందులు ఉన్నాయా లేదా ఆరా తీశారు. ఆసుపత్రికి వచ్చిన ప్రతి రోగికి వైద్య సేవలు అందించాలని సూచించారు. డాక్టర్ జయకుమార్, హెచ్ఈ ఉమాపతి, ఆరోగ్య కార్యకర్తలు సిబ్బంది ఉన్నారు.

అనాథ శవానికి అంత్యక్రియలు



అనాథ మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించిన దృశ్యం

హిందూపురం టౌన్: స్థానిక అల్ ఇందాద్ చారిటబుల్ ట్రస్టు సభ్యులు శుక్రవారం అనాథ మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించారు. పట్టణంలోని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు వద్ద గుర్తుతెలియని వృద్ధురాలు మృతి చెందింది. పోలీసుల సమాచారంతో అల్ ఇందాద్ చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు అమన్ పట్టణంలోని శ్మశాన వాటికలో అనాథ శవానికి అంత్యక్రియలు నిర్వహించారు. కార్యక్రమంలో జమేదార్ హరిప్రసాద్, ట్రస్ట్ సభ్యులు అమన్, ఉమర్‌ఫారూక్, ఉస్మాన్, సాధిక్, షాహిద్, ముజామిల్, వివేక్ తదితరులు పాల్గొన్నారు.

అసాంఘిక శక్తుల్ని తరిమికొట్టాలి



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఐజీ చంద్రశేఖర్

పావగడ: మట్కా, పేకాట, డ్రగ్స్ వంటి వాటిని పెంచి పోషిస్తున్న అసాంఘిక శక్తుల్ని తరిమికొట్టాలని ఐజీపీ చంద్రశేఖర్ ప్రజలకు పిలుపునిచ్చారు. స్థానిక ఎస్ఎస్‌కే సముదాయ భవనంలో శుక్రవారం నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ఐజీపీ మాట్లాడుతూ మట్కా, జూదం వంటి వాటిని కూకటి వేళ్లతో సహా పెకిలించడానికి పోలీసులకు స్థానిక ప్రజల సహకారం ఎంతో అవసరమన్నారు. అనంతరం స్థానిక సంఘ సంస్థలు, నాగరిక వేదిక అధ్యక్షుడు వెంకట్రామయ్య నేతృత్వంలో ఐజీ చంద్రశేఖర్‌ను సన్మానించారు. అలాగే ఏసీ రఘునందన్, రాష్ట్రపతి పతక గ్రహీత డీఎస్పీ వెంకటేశ్, కేఎస్ నాయుడులను కూడా సన్మానించారు. కార్యక్రమంలో స్వామి జపానంద, డీసీ రామాంజినేయులు, మాజీ ఎమ్మెల్యే తిమ్మరాయప్ప, మానం వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.